THE ANDHRA PATRIKA, MADRAS



పంచమ ముద్రణము
వెల రు 4-0-0
పోస్టేజి రు 0-9-0
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

తెలుగు పెండ్లిళ్లు
గ్రంథకర్త:
కీ॥ శే॥ శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు 3/- తపాలా ఖర్చు రు 0-7-0
ఆంధ్ర గ్రంథమాల, మద్రాసు 1

Regd No M 1418 | సంపుటం 37. సంచిక నెం 249 | వికృతి సం॥ మార్గశిర శు॥ ద్వితీయ సోమవారం 11-12-1950 | విడిపత్రిక వెల 1 అణా

కొరియా యుద్ధవిరమణ సాధించడానికి భారతప్రతినిధుల కృషి

'కొరియాలోని విదేశీ సేనను వెంటనే తరలించాలి'

సమస్యా పరిష్కారానికి రాజకీయ సంఘంలో రష్యా తీర్మాన ప్రతిపాదన

లేక్‌సక్సెస్, డిసెంబరు 9 కొరియాలోని విదేశాల బలాలన్నిటినీ వెంటనే ఉపసంహరించాలనీ, కొరియాసమస్య పరిష్కారాన్ని కొరియాప్రజలకే విడిచిపెట్టాలనీ కోరుతూ సోవియెట్ యూనియన్ నేడు ఐక్యరాజ్య సమితిలో ఒక తీర్మానం ప్రతిపాదించింది.

జనరల్ అసెంబ్లీ రాజకీయ సంఘసమావేశంలో తీర్మానం ప్రవేశపెడుతూ, శాంతి స్థాపనకు అది ఒక్కటే మార్గమని సోవియెట్ విదేశాంగమంత్రి అంద్రేవిషిన్‌స్కీ చెప్పాడు

కొరియాలోని చైనా కమ్యూనిస్టు సయిన్యాల బలంపరించి అమెరికా సమితికొరియా సంఘాణ సమర్పించిన అంచనాలను ఖండించిన తరువాత విషిన్‌స్కీ తన తీర్మానం ప్రతిపాదించాడు.

కొరియాలో 2,31,000 మంది చైనాసయిన్యికులున్నట్లు రూఢిగా తెలుస్తున్నదనీ, మొత్తం 4 లక్షలమంది సయిన్యికులున్నట్లు వ్యాప్తిక కలిగినవర్గాలద్వారా తెలుస్తున్నదనీ సమితి కొరియాసంఘం నిన్నటిరోజున తెలియపరిచింది.

కొరియాలో 81 చైనాడివిజన్లు ఉన్నట్లు అమెరికా ప్రతినిధి వారెన్ ఆస్టిన్ చేసిన ప్రకటన గురించి కూడా విషిన్‌స్కీ ప్రస్తావించాడు.

ప్రస్తుతం కొరియాలో ఉన్నవారు చైనా స్వచ్ఛంద సయిన్యికులని ఆయన వాదించాడు

విషిన్‌స్కీ ఇంకా ఇలా చెప్పాడు. వారు ఏసయిన్యంలో చేరారో ఆ సయిన్యానికి చెందిన ఆయుధాలను ఉపయోగిస్తూ, అదే నిబంధనలకు లోబడి పనిచేస్తున్నారు ఇది న్యాయవిహితము, సహజమైన చర్య

"నిశ్చయించడానికి వైద్యాధికారుల ద్వారా తెలుసుకున్న విషయాలపై ఆధారపడి కొరియా సంఘము, అమెరికా ప్రతినిధివర్గము తయారుచేసిన 'చెత్త' ఆలోచనలను మనం అంగీకరించలేము

"స్వచ్ఛంద సైనికులైనంత మాత్రం చేత వారు అవ్యవస్థగా ఉండాలనే నియమం లేదు. అమెరికా స్వాతంత్ర్య పోరాటానికి తోడ్పడిన లఫాయెట్ సయిన్యికుడు దీనికి కార్యక్రమం

"తిప్పని పరిగా కొరియా ప్రజలు యుద్ధం చేయవలసిన పరిస్థితి తీసుకొని వచ్చిన వారి లక్ష్యాలు మరుగు పరచడానికి ఉద్దేశించినవే అరు రాజ్యాలు ప్రవేశపెట్టిన తీర్మానం

సోవియెట్ ప్రతినిధివర్గం ఆ తీర్మానాలని ప్రతికూలంగా ఓటు చేస్తుంది.

"యుద్ధం జరుగుతున్న దేశంలో తటస్థ దేశానికి చెందిన 'ప్రత్యేక వ్యక్తులు' ప్రవేశించడానికి అంతర్జాతీయ న్యాయశాస్త్రం అధికారమిస్తున్నది అందువల్ల చైనా స్వచ్ఛంద సయిన్యికుల కోళ్యం న్యాయవిహితమైనది. దీనికి 1907 హేగ్ ఒడంబడిక ఉదాహరణ. రష్యాతో పోరాడిన ఫిన్లాండు సంఘటనలో స్వచ్ఛంద సయిన్యికులుగా బ్రిటిషు, కెనడా 'చేరకుండా బ్రిటిష్ ప్రభుత్వం నిరోధించిందా?

"సమితి ప్రణాళికను అనుసరించాలని ఒక వంక వాదిస్తూ, మరొక వంత జనరల్ అసెంబ్లీకి అధికారాలిచ్చే నిమిత్తం విషిన్‌స్కీ పథకాన్ని ఆమోదించడం సరిఅయినది కాదు

"అంతర్జాతీయ శాంతిభద్రతల రక్షణకు నిర్ణయాలు తీసుకునే అధికారం ఒక్క భద్రతామండలికే ఉన్నది

"తమకు ప్రాతినిధ్యంలేని భద్రతామండలి నిర్ణయాలను చైనాప్రజలు ఎప్పటికీ పాటించరు వాటిని అక్రమ నిర్ణయాలుగానే మేము పరిగణించగలము"

కమ్యూనిస్టు సామ్రాజ్యవాద సయిన్యాలను ఓడించడానికి తగిన ప్రయత్నం చేయవలసిందని దక్షిణ కొరియా విదేశాంగమంత్రి బిన్ సి లింగ్ ప్రసంగంలోని స్వతంత్ర దేశాలను అభ్యర్థించాడు

(3-వ పేజీ చూడుడు)

అరవిందుని మహాసమాధి

పుదుచ్చేరి, డిసెంబరు 9 శ్రీ అరవిందఘోష్‌కు మహాసమాధి నేటి సాయంకాలము 5 గంటలకు జరిగినది మరణానంతరము 111 గంటల తరువాతి అరవిందాశ్రమ ప్రాంగణములో ఈ అంత్య సంస్కారము నిరాడంబరముగా ఏదో మత విధి ప్రకారము కాకుండా జరిగెను అపరాహ్నం 3-30 కు శ్రీ అరవిందుల శవపేటికను లోపల వండితో పాదిగి, పైన అరవిందుని చిహ్నమగు బంగారు కనులముగల నూకమాను పెట్టెలో తూర్పు పడమరలు గానుంచి సాయంకాలము 5 గంటలకు దానిని ఖననంచేసిరి శ్రీ అరవిందుల ముఖ్య పరిచారకుడగు శ్రీచంపకలాల్ గారును కార్యదర్శి శ్రీ మానినీకాంత గుప్తా గారును పేటికపై మొదటిమట్టిపలిరి తరువాత తక్కిన ఆశ్రమవాసులందరు మట్టిపలిరి అరుగంటలకుసరికి సంస్కారము పూర్తి అయ్యెను ఫ్రెంచి ఇండియా కమిషనరు మేజార్డు, ఉన్నత ఫ్రెంచి ఇండియన్ అధికారులు, ఆశ్రమవాసులు ఈ సంస్కార సమయమున నుండిరి భారత కౌన్సిల్ జనరల్ శ్రీ ఆర్ కె టాండన్ గారు భారత ప్రభుత్వ ప్రతినిధిగా సంస్కారములో పాల్గొనెను

లండన్ - ఈజిప్టు సంభాషణలు లండనులో మొదలయినవి ప్రస్తుతం లండనులో ఉంటున్న ఈజిప్టు విదేశాంగమంత్రి పాలా - ఎల్ దీన్ (ఎడమ) బ్రిటిషు విదేశాంగమంత్రి బెవిన్‌తో విదేశాంగ కార్యాలయంలో మొట్టమొదటిసారిగా మాట్లాడుతున్నప్పటి చిత్రమిది

దేశంలో వచ్చే ఏడాదికి 60 లక్షల టన్నుల ధాన్యంలోటు

ఆహార మంత్రులసభను ఎదుర్కొనే సమస్యలు

బొంబాయి, డిసెంబరు 9 సోమవారమునాడు యిచ్చట ప్రారంభము కానున్న ఆహారమంత్రులసభ బహుక్లిష్టముగానున్న దేశ ఆహార స్థితిని విచారించు సభగా మారునని యిచ్చటనున్న ఒక రాష్ట్రఆహార శాఖమంత్రి చెప్పిన మాటలవల్ల తెలియుచున్నది.

ఈజోళ్ళు సంవత్సరము ఆహారధాన్యముల లోటు 60 లక్షలటన్నులుగా నుండును వీటిలో దాదాపు 30 లక్షలు పరిస్థితికి శేర్పడియున్నవి మదరాసులో కరతకాలపు పైరులు నష్టమైనవి ధూళంపనువల్ల అస్సామ్ అపరిమితముగా నష్టపడినది పంజాబులోను, ఉత్తరప్రదేశ్‌లోను వరదలువచ్చి పైరులకునష్టము కలిగించినవి ఈ క్లిష్టపరిస్థితులను సభవారెదుర్కొనవలసి యున్నారు. భారతప్రభుత్వ ఆహార శాఖమంత్రి శ్రీ మన్షీగారి అధ్యక్షతనజరుగు యీ సభకు అధికారులు యింకను కార్యక్రమ పటికను తయారుచేయలేదు ఐన్పటికి రాబోవు సంవత్సరము దేశములో ఎంతధాన్యము లభ్యముగానుండును అనునిమయమును సభవారు మొదటచర్చించెదరని, తర్వాతగ్రామ సీమలలో కేషనింగురద్దుచేయు ముఖ్య సమస్యపై చర్చజరుగునని తెలియుచున్నది. మన్షీయెట్రిప్రతిపాదన గావించునో, సభలో శాసేమి చర్చించబోవు చున్నారో తెలియకున్నది, ప్రతివారూ తనస్వంతిపాదన చెప్పకొనెదరని తలపవచ్చునని ఈ మంత్రి చెప్పెను

గ్రామసీమల కేషనింగును రద్దు చేయుటమై సభలో తుపానుచెలరేగునని అధికారవర్గమువారు అనుకొనుచున్నారు ఈ సూచనకు బొంబాయి, బీహారులు అత్యంత ప్రబలములుగా మన్నవి భారతప్రభుత్వము, మదరాసు ప్రభుత్వము, కొన్ని మిగులురాష్ట్రములు ఈ సూచనను సమర్పించునని చెప్పుచున్నారు

గ్రామ సీమలలో కేషనింగును రద్దు చేయుటను గూర్చియు, దేశము 'నిజముగా' స్వయం సమృద్ధమగు వరకు ఆహార ధాన్యములను కొనుట మతి పిలినవలసిన అవశ్యకతను గూర్చియు బొంబాయి ప్రభుత్వంవారు వివరమైన మెమొరాండమును సభ వారికి సమర్పించెదరని తెలియుచున్నది సేకరణము, ఇప్పుడు పొగుచున్న పొలములలో దొక్కువ పంట పండించుట, ఆహార ధాన్యముల దిగుమతి, న్యాయమగు పంపకము అనుముఖ్యము

3-వ పేజీ చూడుడు

పెకింగ్ ప్రతినిధివర్గ నాయకునితో శ్రీ జి. యన్. రావు దీర్ఘసంభాషణ

చైనావైఖరినివివరిస్తూ భారతరాయబారి పణికర్‌కు మావ్‌సేటుంగ్ లేఖ: లేక్‌సక్సెస్‌వర్గాల ఆశాభావం

లేక్‌సక్సెస్, డిసెంబరు 9 "కొరియా యుద్ధంలో పాల్గొంటున్న కమ్యూనిస్టు చైనా సేనలు 38 వ అక్షాంశరేఖవద్ద ఆగిపోవాలని 13 ఆసియా రాజ్యాలు చేసిన విజ్ఞాపనను పెకింగ్ ప్రభుత్వం అతిశ్రద్ధగా పరిశీలిస్తున్నది కొరియా యుద్ధాన్ని సాధ్యమైనంత శీఘ్రంగా ముగించివేయాలనే కమ్యూనిను చైనా ఆత్రంగా ఉంది"అని సమితిలోని భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ బెనగల్ నరసింగరావు ఇవాళ పత్రికా విలేఖరులకు తెలిపాడు

పెకింగ్‌లోని భారత రాయబారికూడా రాజీ పరిష్కారం గురించి చైనా ప్రజాప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతున్నట్లు మావ్ సేటుంగ్ పణికర్ కు దూరప్రాచ్య సమస్యలపై చైనావైఖరిని వివరించేస్తు ఒక దీర్ఘలేఖ వ్రాసినట్లు శ్రీ రావు వెల్లడించారు

సమస్థాయిలో అయితే దూరప్రాచ్య పరిస్థితులను చర్చించే నిమిత్తంఅమెరికా, రష్యా, బ్రిటన్‌లతో సంప్రతింపులు జరపడానికి పెకింగ్ ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్లు విషయం తెలిసినవారు వెల్లడిస్తున్నారు 'సమాన ఫాయలో' అన్నదానికి వీరు చెప్పే అర్థం బట్టి దూరప్రాచ్య సమస్యల పరిష్కారం నిమిత్తం జరిగే సంప్రతింపులో చైనా పాల్గొనాలంటే ముందు కమ్యూనిస్టుచైనాకు సమితి సభ్యత్వం ఇవ్వవలసిన పెకింగ్ ప్రభుత్వం పట్టుబడుతున్నట్లు పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు

అంతేగాదు ఒక్క కొరియా వ్యవహారమేగాక కమ్యూనిస్టు చైనాకు సంబంధించిన యావత్తు సమస్యలు ఘోర్మోజాతో సహా ఏకకాలంలో పరిష్కారం కావాలని పెకింగ్ ప్రభుత్వం పట్టుబడుతూ ఉన్నట్లు కూడా వీరు చెప్తున్నారు కాని శ్రీ బెనగల్ నరసింగరావు మాత్రం ఏ పరతుపై పెకింగ్ ప్రభుత్వం యుద్ధ విరమణకు సిద్ధంగా ఉందో వూ చెప్పలేదని విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు వూ అలా చెప్పక పోవడానికి కారణం కాశ్మీర విషయం ప్రస్తావించక పోవడం 18 ఆసియా రాజ్యాల విజ్ఞప్తిలో ఈ సంగతి లేకపోవడమే అని భారతి ప్రతినిధి వర్గనాయకుడు పేర్కొన్నాడు.

3-వ పేజీ చూడుడు

పటేల్ ఆరోగ్యం

ఢిల్లీ, డిసెంబరు 9 శనివారము పగలంతయు సర్దార్ పటేల్ గారి దేహస్థితి ఎక్కువ కేటగానే ఉన్నది పొటాషియంకాలము పండియు ఆయనకు నిద్ర బాగా పట్టెను డాక్టరు బి సి రాయ్‌గారు తిరిగి కలకత్తాకు ఆదివారం వుదయం ఢిల్లీనుంచి వచ్చెదరు అందువల్ల నేటి రాత్రి 9 గం ఒకసారి పటేల్ గారిని చూచి ఆయనకు యివ్వవలసిన వైద్యసలహాలను యిచ్చిరి. శుక్రవారము పొటాషియం కాలము పండియు కల్పించిన ఆరోగ్యాభివృద్ధి చెడకుండా వుండునట్లుగా గమనించవలసిన జాగ్రత్తలను తెలియజేసిరి.

ఢిల్లీలో యీ శీతకాలమందు చలి భరించడానికి వీలులేకుండా ఉన్నది. పటేలుగారి ప్రస్తుత దుర్బలస్థితిలో యీ చలిప్రాంతములో ఉండుట మంచిదికాదు కనుక వ్యాప్తైనంత త్వరలో ఢిల్లీనుండి బొంబాయికి వారి మకాము మార్చవలెనే విషయము డాక్టరు బి సి రాయ్‌గారు అభిప్రాయపడిరి

పరాస్లు పాకిస్తాన్ పౌరులు కరాచి ఉద్ఘాటన

పుస్తూనిస్థాన్ కేంద్ర శాసనసభ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 9 "పుస్తూనులు పాకిస్తాన్ వాసులని ప్రకటించే అధికారం పాకిస్తానుకు లేదు వారు ఒక స్వతంత్రమైన దేశానికి చెందినవారు" అని కేంద్ర పుస్తూనిస్తాన్ ప్రాంతీయ శాసనసభ ఉభయ సభలు సంయుక్తంగా ప్రకటించినట్లు ఆఫ్ఘన్ దినపత్రికలు 'ఆనీస్', 'ఇస్లా'లవల్ల తెలుస్తున్నది

పుస్తూనులు పాకిస్తాన్ వాసులనీ, కొండజాతులు పాకిస్తాన్‌లో ఒక భాగమనీ పాకిస్తాన్ పార్లమెంటు నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ పుస్తూనిస్తాన్ ప్రాంతీయ శాసనసభ ఒక తీర్మానం చేసింది ఆ ఉభయ సభలకు అధ్యక్షులైన ఇక్బాల్ ఖాన్ చేసిన తీర్మానంలో ఈక్రింది విధంగా ఉన్నట్లు ఆదివ పత్రికలు ప్రకటించినవి "పుస్తూనులు పాకిస్తాన్ వాసులనీ, పుస్తూనిస్తాన్ పాకిస్తాన్‌లో ఒక భాగమనీ పాకిస్తాన్ ప్రధాని లియాకత్ అలీఖాన్ ఒక ప్రకటన చేశాడు ఇంతవరకు స్వతంత్రంగా ఉన్న పుస్తూనిస్తానను బలవంతంగా పాకిస్తాన్‌లో చేర్చే ఉద్దేశంతో ఆయన చేసిన ప్రకటనను మేము ఖండిస్తున్నాము.

2 వ పేజీ చూడుడు

భూమి అమరకం విధానం

సంస్కరణల సంఘంవారి తొలి నివేదిక రాష్ట్రప్రభుత్వానికి అందిందట

మదరాసు, డిసెంబరు 9 మదరాసు భూమి శిస్తు సంస్కరణల సంఘమువారు ప్రభుత్వమునకు పంపే ప్రాథమిక నివేదికను పూర్తి చేసిరి తుది నివేదికను 1951 మార్చివాటికి ప్రభుత్వమువకు అందజేయుదురని తెలియుచున్నది

ఈ ప్రాథమిక నివేదిక భూమి అమరక విధానమువకు సంబంధించియున్నది

ప్రభుత్వమువారు ఈ సంఘమును నియమించుచూ భూమి శిస్తు విధానమునకన్న ముందు భూమి అమరకవిధాన సంస్కరణలు గురించి నివేదించవలెనని కోరిరి

ఈ ప్రాథమిక నివేదికలో భూపతితో గరిష్ఠ ప్రమాణము గిట్టుబాటు సంతి ప్రమాణమువారు నిర్ణయించుట ఎట్టుపద్ధతిలో వ్యవసాయము చేయవలసినదీ, స్థానికముగా వుండని పట్టాదారులను రద్దు చేయుట, సాగు చేయని వారికి భూమి మార్పుల నిషేధము కౌలుదారీ పట్టాదారుల క్రింద కౌలుదారులకు జీరాయితీ హక్కు ఇచ్చుట, సరసమైన మజూరీల నిర్ణయము, వ్యవసాయ కూలీలకు మంచి మరతులు న్యాయమైన సుజూరీలు నిర్ణయించుటగురించి చర్చించిరి.

మలబార్‌లోనిఅమరకవిధానమును గురించి మరొక కమిటీ విచారించి యున్నదగుం ఈ కమిటీ పర్యవేక్షణనుండి మలబార్ మినహాయించిరి

ఈ కమిటివారు మొదట 1950 మే 26-వ సమావేశమై దరిమిలా 9 సమావేశములు జరిపి 31 రోజులు చర్చించిరి అనేక విజ్ఞప్తులపై గాక కమిటీవారు 36 సంఘముల ప్రతినిధుల సాక్ష్యమును విరిరి

కొన్ని ఆక్షేపణలకు లోబడి శ్రీ జి శంకరన్ నాయర్, కె యం పణికర్, బి రామనంద్రారెడ్డి, యన్ రంగా రెడ్డిగార్లు నివేదికకు సంతకము పెట్టినట్లు తెలియుచున్నది

దేశ ఉపద్రవ పరిస్థితి

ప్రకటించాలని ట్రూమన్ ఆలోచన

మార్షల్ వివరణ

వాషింగ్టన్, డిసెంబరు 9 "దేశానికంతటికీ ప్రమాద కరమైన పరిస్థితి నెలకొన్నట్లు ప్రకటించే విషయాన్ని అధ్యక్షుడు ట్రూమన్ తీవ్రంగా పరిశీలిస్తున్నాడు," అని అమెరికా రక్షణ శాఖామంత్రి జనరల్ జార్జి మార్షల్ నేడు చెప్పాడు

అమెరికాలో 'ప్రమాద కరమైన పరిస్థితి నెలకొన్నట్లు, ప్రకటించ వలసినఅవసరం గురించి చర్చలు జరిగినట్లు అధ్యక్షుని శాస్త్రీయ కార్యదర్శి సీటన్ ఎల్లీ గురువారం అధికారి ప్రకటించాడు

ఆ విధమైన ప్రకటనచేసే పక్షంలో మరింత కఠినమైన ఆర్థిక నిర్బంధాలు విధించడానికి, దేశంలోని శక్తి సంపదలను దేశానికి అవసరమైన పద్ధతిని ఉపయోగించడానికి అధ్యక్షునికి అధికారం లభిస్తుంది.

సెనేట్ ప్రభుత్వ వ్యవహారాల సంఘంలో మూడు గంటలపాటు రహస్య సమావేశం జరిపిన తరువాత జనరల్ మార్షల్ పత్రికా విలేఖరులతో పైవిధంగా చెప్పాడు

అదనపు రక్షణ వ్యయానికి 1 800 కోట్ల డాలర్లు కావాలని అధ్యక్షుడు కోరాడు ఆయన అభ్యర్థనను సెనేట్ సంఘం ప్రస్తుతం పరిశీలిస్తున్నది

- 'ప్రమాదకరమైన పరిస్థితి' నెలకొన్నట్లు ప్రకటించమని తాను అధ్యక్షుని సూచించినది లేనిది చెప్పడానికి జనరల్ మార్షల్ నిరాకరించాడు.

కెనడా మంత్రివర్గంతో బ్రిటిష్ ప్రధాని అట్లీ సమావేశం

ఒటావా, డిసెంబరు 10 "కొరియాలోని సమితిబలాలు కమ్యూనిస్టుల దాడికి నిలువలేక అక్కడినుండి పారిపోవని తనకు తెలుసున్నట్లు బ్రిటిష్ ప్రధాని క్లెమెంట్ అట్లీతో కడిరాత్రి సంభాషణలు జరిపిన తరువాత కెనడా ప్రధానమంత్రి లూయీ సెయింట్ లారెంట్ ప్రకటించాడు

వాషింగ్టన్‌లో అధ్యక్షుడు ట్రూమన్‌తో జరిపిన సంభాషణలనుగురించి బ్రిటిష్ ప్రధానికెనడా మంత్రి వర్గానికి నివేదించాడు

మంత్రి వర్గ సమావేశానంతరం పత్రికా విలేఖరులతో సెయింట్ లారెంట్ ఇలా చెప్పాడు -

"మంత్రివర్గం అట్లీతో జరిపిన సంభాషణలు చాల సంతృప్తికరంగా ఉన్నవి

"వాషింగ్టన్‌లో జరిపిన సంప్రతింపుల ఫలితంగా అట్లీ ఫ్రీడ్యూర్వల్ స్లిప్స్ తెలియపరిచిన విషయాలు మాకు స్థైర్యం కలిగించినవి"

కెనడాకు సంబంధించిన విషయాలను విస్పష్టంగా తెలుసుకునే నిమిత్తం మంత్రివర్గ సమావేశంలో చర్చలు జరుగుతున్నవని సమావేశానికి ముందు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు

ఫీల్డుమార్షల్ స్లిమ్, సర్ అలెగ్జాండర్ క్లటర్‌బక్‌లతో కలిసి పార్లమెంటు భవనాలను విడిచి పెట్టే సమయంలో అట్లీ సంతోషంగా ఉన్నాడు.

మంత్రివర్గ సమావేశంపై అధికారరీత్యా ప్రకటన లేమీ జరుగలేదు అట్లీ రాయబారాలు కెనడా మంత్రులకు హర్షం కలిగించినట్లు అమెరికా స్వతంత్రించి అన్వయించే ఉపయోగించవచ్చునే వార్తలు కెనడా ప్రభుత్వానికి ఆందోళన కలిగించినవి అటి ధియమేమీ లేదని అట్లీ వారికి స్పష్టం చెప్పాడట

ఘనస్వాగతం

బ్రిటిష్ ప్రధాని అట్లీకత పాయింకాలం

(2 వ పేజీ చూడుడు)

'కమ్యూనిస్టులను తృప్తిపరిచే పద్ధతికి అమెరికా అంగీకరించదు'

—ఎచిసన్ స్పష్టీకరణ

వాషింగ్టన్, డిసెంబరు 9 దూరప్రాచ్యంలో కమ్యూనిస్టులను సంతృప్తిపరిచి, సమాధానపడడానికి అమెరికా ఎంతమాత్రం అంగీకరించదని అమెరికా విదేశాంగమంత్రి డీన్ ఎచిసన్ నేడు కాంగ్రెసులో ఖండితంగా ప్రకటించాడు

పశ్చిమంలోవలెనే ప్రాచ్యంలోకూడా దురాక్రమణ, సామ్రాజ్యవాదాలను దృఢనిశ్చయంతో ప్రతిఘటించితీరాలని ఆయన చెప్పాడు

అధ్యక్షుడు ట్రూమన్, బ్రిటిషు ప్రధాని అట్లీల సంభాషణల ఫలితంగా ఉత్తర అట్లాంటిక్ సంధి దేశాల రక్షణ వ్యవస్థను సత్వరమే నిర్మించవచ్చునని ఆయన సూచించాడు

ట్రూమన్ - అట్లీ సమావేశాలపై విలేకరుల సమావేశంలో ఎచిసన్ విదేశాంగ వ్యవహారాల సంఘానికి నివేదించాడు. ఈ సమావేశంలో ప్రతినిధుల సభ విదేశాంగ వ్యవహారాల సంఘ సభ్యులు కూడా అతిథులుగా పాల్గొన్నారు

ఈ రహస్య సమావేశం ఒకగంట పలైనే నిముషాల పేపు జరిగింది సమావేశానంతరం సెనేట్ సంఘాధ్యక్షుడు టామ్ కానల్లీ, సెనేటర్ అలెగ్జాండర్ వైలీ సంయుక్తంగా ఇలా ప్రకటించాడు - "ట్రూమన్ - అట్లీ సమావేశాలపై నిన్నటి రోజున ఒక అధికార వివరణ వెలువడింది దానికి మరేమీ ప్రకటించ వలసిన పనిలేదు

"అమెరికా, బ్రిటన్ ల వైఖరులు సురక్షితంగా ఉన్నవి ఈ సంభాషణలు ప్రపంచంలోని స్వతంత్ర దేశాల కృషికి దోహద మిచ్చినవి

"ఆంగ్లో - అమెరికన్ సంభాషణలను గురించి, కొరియాలో కమ్యూనిస్టుల దురాక్రమణ ప్రతిఘటించడంలో ఇతర దేశాలతో కలసి చేస్తున్న కృషిని గురించి కూడా ఎచిసన్ వివరించాడు

కాని, ఆ ప్రకటనలో మరెట్టి వివరాలు లేవు

సెనేట్ సంఘంలో ప్రసంగిస్తూ, ఎచిసన్ ఇంకా ఈ క్రిందివిధంగా చెప్పినట్లు తెలుస్తున్నది: "నిన్నటి రోజున జరిగిన ప్రకటనకు మించి ట్రూమన్, అట్లీలు మరెట్టి ఒడంబడికలను చేసుకొనలేదు

"విశ్వరాజ్య సమితిలో కమ్యూనిస్టుచైనాకు సభ్యత్వ మివ్వడానికి 16 దేశాలు అనుకూలంగా ఉన్నవనీ 34 సభ్య దేశాలు ప్రతికూలంగా ఉన్నవనీ తెలుస్తున్నది

"కమ్యూనిస్టు చైనాకు సభ్యత్వం మివ్వకుండా నిరోధించ డానికి అమెరికా యావచ్ఛక్తితో కృషి చేస్తుంది కాని, ఈ విషయంలో వీటో ప్రయోగించే స్థితిలో అమెరికా లేదు."

ప్రకటన

ఒక బాలుడు పలకల చేతికడియాలు కనిపించి తీర్థం రోడ్డుమీద దొరికింది. ఇవ్వదలు దిగువ తెల్పినవారి ఆదీనంలో ఉంది. దాని అసలైనవారు మామూలుకు ఇది ఇచ్చివేయబడగలదు: ఏ మువి స్వామి ఛాపారం, మ్యూనిసిపల్ హైస్కూలు, తిరువతి

పోయింది

కంటి అద్దాల నమూనాలు కల ఒక సంచి ది 1-12-50 రాత్రి రైలులో సంధ్యాల, గుంటూరుల మధ్య పోయినది. దానిని పట్టి ఇచ్చినవారికి రు. 50లు బహుమతి ఇవ్వబడును. తిరువ అడ్రసుకు వ్రాయండి

O. K. OPTICAL & Co.,
Sadar Bazar, Delhi

ప్రకటన

శ్రీ విజయకుమార్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్.

ద్రోందుమూలముగ ఎల్లరకు తెలియ చేయునదేమనగా పైకంపెనీ తేది 31-12-1950 నాడు ఎత్తివేయబడుచున్నది

డి రామలింగారెడ్డి అండ్ కో, తిరుత్తని, రూ.2-50 } మా కొలింగ్ లిక్విడేటర్లు

'దేశ అవసరాలకు ఇక దేశంమీదే ఆధారపడాలి'

త్వరలోనే విదేశీ దిగుమతులబంద్: విశాఖపట్నంలో హరికృష్ణ మెహతాబ్ హెచ్చరిక

విశాఖపట్టణం, డిసెంబరు త్వరలోనే దేశానికి విదేశీ దిగుమతులు బంగుకానున్నవనీ, రక్షణ సాధనాలకైనా సరే, అభివృద్ధికార్యాలకైనా సరే ఇకముందు భారతదేశం సంపూర్ణంగా తన ఆధారాలమీద తాను ఆధారపడవలసిందేనని యివాళ హాయంత్రం జనరల్ ఇంజనీరింగు అండ్ సయింటిఫిక్ కంపెనీ ప్రారంభోత్సవం జరుపుతూ భారత ప్రభుత్వపారిశ్రామిక పరిపాలన మంత్రి శ్రీహరికృష్ణ మెహతాబ్ గారు చెప్పుకొచ్చారు

సభకు ప్రోత్సాహాన్నిచ్చిన మహారాజశ్రీ విజయరామదేవ వర్మగారు అధ్యక్షత వహించారు.

ప్రారంభోత్సవం జరుపవలసిందిగా మెహతాబ్ గారిని కోరుతూ డాక్టరు వి రామకృష్ణారావుగారు ఇలా ప్రసంగించారు "శాస్త్రీయాభివృద్ధికి దేశంలో కావలసినంత ప్రతిభాసంపత్తి ఉన్నది. కావలసినంతమంది నిపుణులున్నారు. కాని, ముడిసరుకులే చాలా కరవుగా ఉన్నవి. కచ్చితమైన శాస్త్రీయ పరికరాలను కచ్చితంగా తయారుచేయగలవారెందరో ఉన్నారు. అక్కడక్కడా కొన్ని కంపెనీలు చెప్పి ఉత్తమోత్తమమైన పరికరాలను దాటాలవాటివి తయారీలు చేస్తున్నాయి. కాని, దేశానికి అవసరమైన పరుకులు మాటికైదువరంతుకూడా అవసరపడ చేయలేకపోతున్నాయి. కాగా, శాస్త్రీయవస్తుసామగ్రి, అస్పత్రి పరికరాలను విదేశాలనుంచి దిగుమతి చేసుకోవడంలో బోలెడంతడబ్బు అర్పయిపోతున్నది. కాబట్టి తమవిషయంలో భారతప్రభుత్వంవారు అన్నివిధాలా తొడ్పడి అన్నివిధాల పరిశ్రమల అభివృద్ధికి కావలసిన సాయంచేయాలి"

మెహతాబ్ గారు సమాధానమిస్తూ, పారిశ్రామికాభివృద్ధికి కావలసిన యావత్సహాయాన్నీ తాను తప్పక ఇప్పిస్తానని, ముడిసరుకులు కూడా వీలయినంత విరివిగా దొరికేయేర్పాటు చేస్తానని, యంత్రసామగ్రిని కూడా సమకూర్చి పెట్టుతానని యంత్రపరికరాల కొర్తాలా ఒకటి కొనుగోలు సమీపంలో త్వరలోనే ఏర్పాటు కావున్నదనీ, అది దేశాభివృద్ధికి తోడ్పడుతుందనీ చెప్పారు

ఈ పెంటిఫిక్ కంపెనీ త్వరలోనే సుమారు నాలుగు తరగతులవిచ్చి, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో శాస్త్రవిద్యాసంఘాలకు బాగా అక్కరకు వచ్చి, శాస్త్రీయాభివృద్ధికి దోహదం కలిగిస్తుందని ఆశిస్తున్నామని చెప్పారు. ఇప్పటి మట్టకిప్పుడు ఏటా భారతదేశం 30 కోట్ల రూపాయలు శాస్త్రీయ యంత్రసామగ్రిని దిగుమతి చేసుకుంటున్నదనీ, కాబట్టి దేశంలో పే ఇటువంటి యంత్రసామగ్రి నిర్మాణం అవుతుందనీ, ఇటువంటి నిర్మాణాలకు కూడా పరిశ్రమల అభివృద్ధికి తప్పకుండా ప్రాముఖ్య స్థానాలనీ, ఈరోజు పెట్టిన కూడా విలువైనవి విధాలుగా సాయం మిస్తానని మెహతాబ్ గారు చెప్పారు.

మెహతాబ్‌కు డిలిట్ బిరుదప్రధానం

విశాఖపట్నం, డిసెంబరు 9 ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు శాస్త్రవేత్త శ్రీభాభాగారు మహారాజా గారి అధ్యక్షతకు సమర్పించిన 24వ స్నాతకోత్సవ సందర్భంలో ఈసాయంత్రం భారత ప్రభుత్వపు పారిశ్రామిక పరిపాలన శాఖ మంత్రియైన శ్రీ హరికృష్ణ మెహతాబ్ గారికి డి. లిట్ బిరుదు ప్రదానం చేసారు. సంగీత కళాశాల శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారికి కళా ప్రపూర్ణ బిరుదమిచ్చి సత్కరించారు

విశ్వవిద్యాలయ ఆస్థాన కవి పండితులైన శ్రీ కె ఆర్ శ్రీనివాసయ్యంగార్ శ్రీ హరికృష్ణ మెహతాబ్‌ను భాషాప్రవీణులకు ఇవ్వవలసిన బిరుదు ప్రదానం చేసారు. వారి సేవా విశేషాలను, కాంగ్రెసు పేరిట వారు పడిన పాట్లను, వారి అంతర్బాహ్యాలను లక్ష్యాలను వివరించారు. ఈ సంగీతోత్సవం సమీపంలో త్వరలోనే ఏర్పాటు కావున్నదనీ, అది దేశాభివృద్ధికి తోడ్పడుతుందనీ తీర్పులు సుకుంటానీ చెప్పారు

ఈ పెంటిఫిక్ కంపెనీ త్వరలోనే సుమారు నాలుగు తరగతులవిచ్చి, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో శాస్త్రవిద్యాసంఘాలకు బాగా అక్కరకు వచ్చి, శాస్త్రీయాభివృద్ధికి దోహదం కలిగిస్తుందని ఆశిస్తున్నామని చెప్పారు. ఇప్పటి మట్టకిప్పుడు ఏటా భారతదేశం 30 కోట్ల రూపాయలు శాస్త్రీయ యంత్రసామగ్రిని దిగుమతి చేసుకుంటున్నదనీ, కాబట్టి దేశంలో పే ఇటువంటి యంత్రసామగ్రి నిర్మాణం అవుతుందనీ, ఇటువంటి నిర్మాణాలకు కూడా పరిశ్రమల అభివృద్ధికి తప్పకుండా ప్రాముఖ్య స్థానాలనీ, ఈరోజు పెట్టిన కూడా విలువైనవి విధాలుగా సాయం మిస్తానని మెహతాబ్ గారు చెప్పారు.

మహతాబ్‌కు డిలిట్ బిరుదప్రధానం

విశాఖపట్నం, డిసెంబరు 9 ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు శాస్త్రవేత్త శ్రీభాభాగారు మహారాజా గారి అధ్యక్షతకు సమర్పించిన 24వ స్నాతకోత్సవ సందర్భంలో ఈసాయంత్రం భారత ప్రభుత్వపు పారిశ్రామిక పరిపాలన శాఖ మంత్రియైన శ్రీ హరికృష్ణ మెహతాబ్ గారికి డి. లిట్ బిరుదు ప్రదానం చేసారు. సంగీత కళాశాల శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారికి కళా ప్రపూర్ణ బిరుదమిచ్చి సత్కరించారు.

విశ్వవిద్యాలయ ఆస్థాన కవి పండితులైన శ్రీ కె ఆర్ శ్రీనివాసయ్యంగార్ శ్రీ హరికృష్ణ మెహతాబ్‌ను భాషాప్రవీణులకు ఇవ్వవలసిన బిరుదు ప్రదానం చేస్తూ, వారి సేవా విశేషాలను, కాంగ్రెసు పేరిట వారు పడిన పాట్లను, వారి అంతర్బాహ్యాలను లక్ష్యాలను వివరించారు. ఈ సంగీతోత్సవం సమీపంలో త్వరలోనే ఏర్పాటు కావున్నదనీ, అది దేశాభివృద్ధికి తోడ్పడుతుందనీ తీర్పులు సుకుంటానీ చెప్పారు

మొత్తంమీద ఈదినం విశ్వవిద్యాలయం వారు 1055 నుండికి డిగ్రీలు ప్రదానించారు.

కెనడా ప్రధానితో అట్లీ సంప్రతింపులు

1-వ పేజీ తరువాయి

4.46 గంటలకు న్యూయార్కు నుండి విమానంలో ఇక్కడికి చేరుకున్నాడు.

రాయల్ కెనడియన్ విమాన సైన్యానికి చెందిన రవాణా విమానంనుండి అట్లీ క్రిందికి దిగగానే కెనడా ప్రధాని లూయీ సెయింట్ లారెంట్ అధికారరీత్యా స్వాగతం పలికాడు

కాగ్ క్లిఫ్ విమానాశ్రయంవద్ద కెనడియన్ విమాన సయిన్యానికి చెందిన 100 మంది సైనికులు సైనిక వందనం సమర్పించారు. పదాతి సయినికులు వందన పురస్సరంగా 19 పర్యాయాలు తుపాకీ పేల్చారు

కెనడా విదేశాంగమంత్రి లెస్టర్ పియర్సన్, రక్షణశాఖ మంత్రి బ్రూక్ క్లాక్లిన్, మాజీ సయినికుల వ్యవహారాల శాఖా మంత్రి హాన్యాగ్స్ లాసింట్ సమితి కేంద్ర కార్యాలయమునుండి అట్లీతో కలసి విమానంలో ఇక్కడికి వచ్చారు

న్యూయార్కునుండి ఇక్కడికి చేరుకున్న నాలుగు గంటలకు బ్రిటిష్ ప్రధాని అట్లీ కెనడా ప్రధాని లూయీ సెయింట్ లారెంట్ తో సమావేశం జరిపారు స్వతంత్రదేశాల భద్రతకు అవసరమైన సంఘటనల నెదుర్కొనడానికి ట్రూమన్ తో ఇర్పించిన రహస్య ప్రణాళికలనుగురించి అట్లీ కెనడా ప్రధానికి తెలియపరచాడట

ఈ సంభాషణలు ముగిసిన తరువాత కెనడా మంత్రివర్గంతో అట్లీ సమావేశం జరిపాడు

జపాను సయామ దేశాల పరిస్థితి

అమెరికాపై సోవియట్ పత్రికలో ఆరోపణలు

లండన్, డిసెంబరు 9: కొరియా విషయములో జపానులు సూర్పీయను, తాయిలాండు (సయాము) సూర్పీయను రష్యనులు శత్రువహించి ప్రచారము కొంతి పొగిందుచున్నారు. జపానును సయామును అమెరికనుల తమ సామ్రాజ్య విస్తృతి సాధనపరులుగా వినియోగించుకొని దలచుచున్నారని రష్యను ప్రభుత్వపత్రిక యైన ఇజ్వేస్టియా పత్రికలో కొత్తగా ఒక వ్యాసం ప్రకటించింది.

జపాను ప్రజలకు ఉండే హక్కు స్వాతంత్రములను పూర్తిగా తొలగించి, జపాను వారిని తమ సాధనములుగా చేసికొని కొరియామీదకు జపానుసేనలను దండెత్తించుటకు అలోచించుచున్నారు. జపానులో అయుధనిర్మాణ ఫ్యాక్టరీలను వృద్ధిచేసి ఒక పెద్దజపాను సైన్యమును ఆసియాఖండ జాతులపై యుద్ధము చేయుటకు పంపి అజపానుసేనలను ఘోరంగుల కొనుటకు చేయు దలచియున్నారు.

ప్రపంచ శాంతి కొరకైనా సైనా ప్రజల కమిటీ యిటీవల చేసిన ఒక ప్రకటనలో యిట్లు వ్రాసెను

కొరియా యుద్ధంలో అమెరికన్లు తమ తిరస్కరణ పోరాటంటకై జపాను ప్రజలలో యుద్ధ కాంక్షను పురికొల్పి జపాను సేనలను సైనికమాత్ర దండెత్తుటకై పురికొల్పవలెనని అమెరికా పన్నాగములు చేయుచున్నది.

మాస్కో రేడియో యాసియాను తెలుపు పత్రికయైన 'ట్రూడు' అనే పత్రికలో పూర్తిగా యిట్లు వ్రాసెను.

ఫ్రెంచి యిండోచైనాలో వియట్నాం ప్రజలను కాంబోడియా, లావోస్ ప్రజలను తమ జాత్యభిమానదళాకై పోరాడుచున్నారు. అట్టి వారిమీదకు కులభేదంగా దండెత్తి రాక్షసులకు వలెనుగా అమెరికన్లు సయామలో అనుకూలసైన్యాలను నేర్పరచుకొనుటకు ప్రయత్నించుచున్నారు

ప్రవ్దా అనే రష్యను కమ్యూనిస్టుపార్టీ పత్రిక యిట్లు వ్రాసెను

కొరియాలో అమెరికనులు అవసరంగా కోళ్యం కల్పించుకొని భారాల పెద్ద దెబ్బతిన్నారు ఇది చాలా సంతోషకరమైనవార్త

మాస్కో రేడియో మరి శాంతి యిట్లు ప్రకటించెను

వాల్సాలో జరిగిన ప్రపంచ శాంతి సభ నిర్ణయించిన మార్గమును అనుసరించుట వల్ల నే ప్రపంచశాంతి యేర్పడగలదు ప్రపంచాధిపత్యమును సంపాదించుటకై అమెరికన్లు ప్రయత్నించుచున్నారు ఆసియాఖండ రాజ్యములు పశ్చిమ యూరోపు రాజ్యములు ఆఫ్రికా ఖండము, దక్షిణ అమెరికా రాజ్యములు అమెరికనులకు సులభములుత్యోటలు చేసి కోరలేని అమెరికా అలోచించుచున్నది కొరియాలో బ్రహ్మాండంగా అమెరికన్లు యుద్ధం చేసి అఖండమైన అపజయం పొందినారు

అంతటిది అమెరికన్ల పాటన్ టాంకు, ఈ పాటన్ టాంకులలో కూడా అనేకం కమ్యూనిస్టుల చే జిక్కాయి.

జపానుకు కాందిశీకుల ప్రవాహం

కందలకొలది కొరియా కాందిశీకులు ముఖ్యంగా ప్రభుత్వోద్యోగులు సైనికోద్యోగుల కుటుంబాలకు చెందినవారు రహస్యంగా కొరియానుంచి జపానుకు పారిపోవటానికి ప్రయత్నిస్తున్నారు చీకటిలో చిన్న చిన్న పడవలమీద బయలుదేరి పగల్లా కోస్తా సమీపంలో జీలుల పట్టడానికి దాచిన వారిలా తారట్లాడి మర్నాడు రాత్రి పడగానే దొంగచాటుగా జపానుకు చేరుకుంటున్నారు జపానులో నివసిస్తున్న కొరియను ఈ రహస్య వ్యాపారంలో తోడ్పడుతున్నారు జపానుకు రిక్షు చేరకేసినందుకు కాందిశీకులు జారికులకు ఒక్కొక్కరి 200 డాలరుకూడా ఫెరీ ఇవలసి వస్తున్నది

ఉత్తరకొరియా ప్రభుత్వం ఆరోపణ

యుద్ధ నిర్వహణలో అంతర్జాతీయ ధర్మసూత్రాలనుకూడా నిస్సిగ్గుగా అమెరికా వారుణంగా ప్రవర్తిస్తున్నదనీ, అట్టి వారు చివరిభాగంలో అమెరికన్ విమానాలు ఉత్తర కొరియాలో 14 పట్టణాలను, 7 వేల గ్రామాలను అనేకమంది ప్రజల్ని బాంబులుపాలు చేసిందనీ, ఆరోపిస్తూ గురువారంనాడు ఉత్తరకొరియా విదేశాంగ మంత్రి పాక్‌యాన్ హేన్ విశ్వరాజ్యసమితికి ఒక అధిక్షేపణలేఖ పంపాడు.

ప్యాంగ్యాంగ్‌కు దక్షిణంగా పెకింగ్ సైన్య కేంద్రీకరణ

15 వేల మంది సమితి సైనికుల సురక్షిత నిర్గమనం

టోకియో, డిసెంబరు 9 ఉత్తర కొరియాలో కమ్యూనిస్టులు పన్నిన వ్యూహంలోంచి తెంచుకొని 15 వేల మంది అమెరికన్ సైనికులు బ్రిటిషు సైనికులూ ఈ వేళ ఎలాగో అతి ప్రయాసమీద ప్రాణాలతో బైటపడగలిగారు నిర్విఘ్నస్థితిలోయున్న దీయా సైన్యాన్ని సురక్షితంగా తొడితీసుకొ రావటంకోసం తూర్పుకోస్తాన ఉన్న హామ్‌హుంగ్ హున్‌నామ్ పట్టణాలనుండి ఒక అమెరికన్ సైన్యశ్రేణి వీరికి యెదురుపంపబడింది, ఎగురు బ్లిం ఈ అమెరికన్ సైన్యశ్రేణిని పారిపోయి వస్తున్న అమెరికన్ బ్రిటిషు సైనికులు కొటారికి దక్షిణంగా హామ్‌హుంగ్‌దిక్కుకు పయనమై ఒక లోయలో ఒక పెద్దకొటపు రోడ్డుమీద ఈ వేళ కలుసుకున్నారు యీ రెండు శ్రేణులూ ఇట్లా కలుసుకోటంతోటే నిరాశకట్టుకు యుద్ధరంగంలో చిక్కుపడియున్న శత్రువు సైన్యాలకు కూడా ధైర్యం కలుగుతుంది. ఈ సైన్యాలు ఇట్లా కలుసుకోటంతోటే

క్రీడారంగం

ఇంటర్ కాలేజి క్రికెటు

'బి' జోన్‌లో బాపట్ల కళాశాల గెలుపు

బందరు, డిసెంబరు 9 ఆంధ్ర యూనివర్సిటీ యూనియన్ యిక్కడ జరుగుతున్న ఇంటర్ కాలేజీలు జోన్ క్రికెటు పైనల్సులో బాపట్ల వ్యవసాయ కళాశాల జట్టు, గుంటూరు హిందూ కాలేజి జట్టును 86 పరుగులతో ఓడించింది. ఈ ఆట యీ నెల 6, 7 తేదీలలో బందరు హిందూ కాలేజి ఆట స్థలంలో జరిగింది.

స్కోరు వివరాలు:—

బాపట్ల కళాశాల మొదటి ఇన్నింగ్సు 130 (ఎస్ డి. రాజు 36, ఎం ఎస్ రామబాధం 39 పరుగులకు 6 వికెట్లు తీసుకొన్నాడు.) రెండవ ఇన్నింగ్సులో 71 (ఎస్ డి. రాజు 20, ఆర్ మాధవాచారి 26, ఎం ఎస్ రామబాధం 38 పరుగులకు 8 వికెట్లు (శ్రీనివాసరావు 34 పరుగులకు 4 వికెట్లు తీసుకొన్నారు.)

గుంటూరు హిందూ కాలేజి మొదటి ఇన్నింగ్సు 45 (ఆర్ మాధవాచారి 7 పరుగులకు 5 వికెట్లు ఎం. లక్ష్మణరావు 14 పరుగులకు 3 వికెట్లు, రామారావు 10 పరుగులకు 2 వికెట్లు తీసుకొన్నారు) రెండవ ఇన్నింగ్సు 58. (ఎం కె ఆర్ ప్రసాద్ 24 అవుటు కాలేదు ఆర్ మాధవాచారి 20 పరుగులకు 7 వికెట్లు ఎం లక్ష్మణరావు 16 పరుగులకు 3 వికెట్లు తీసుకొన్నారు) (స్వ వి)

రంజీట్రాఫీ క్రికెటుకు హైద్రాబాద్ జట్టు

హైద్రాబాద్, డిసెంబరు 9 ఈ నెల 25వ తారీఖున బొంబాయిలో జరుగబోవు రంజీట్రాఫీ క్రికెటు ఆటలో పాల్గొనే ప్రతిభ జట్టులో ఆరేడు హైద్రాబాద్ జట్టుకు ఇ. వి ఆయి బాలాజీరావుగారు ఉంటున్నారు. హైద్రాబాద్ జట్టులో, యీ కింది వారున్నారు. భారత్‌చంద్ భాటా, గులాం అహమ్మద్, దస్తగిర్ ఖురేషీ, అలీహుస్సేన్, ఆర్ భూపతి ఎ ఎస్ దుర్గాప్రసాద్, ఎం వి కాజీ అలీఅబ్బాస్, నిజాంయార్ఖాన్, అరీఫ్ రాజా, యూసుఫ్‌ద్దీన్, మర్జాబాన్ మెహతా, ఫజలుద్దీన్ ఈ జట్టు హైద్రాబాద్ నుండి 20వ బయలుదేరి వెళ్లుతుంది.

బెంగుళూరులో రంజీట్రాఫీ క్రికెటు

బెంగుళూరు, డిసెంబరు 9: ఇక్కడ నేడు ప్రారంభమైన రంజీట్రాఫీ క్రికెటు టూర్నమెంటులో మద్రాసుజట్టు, మైసూరు జట్టు ఆడుతున్నవి. ఈ ఆట మొత్తం రెండు రోజులు జరుగుతుంది. మైసూరుజట్టు మొదట బాటింగు చేయుట మారంభించి చేటి సాయంకాలపు ఆట వరకు ఆడి పరుగులు 294 పరుగులు చేశారు. వాదరి 15, పి. ఆర్ శ్యామసుందర్ 48, పి. ఎస్ విశ్వనాథ్ 72, ఎల్ టి ఆదికేవ్ 79 పరుగులు చేసి అవుటయ్యారు. కె ఆర్. పటేల్ 33, టి తిమ్మయ్య 29 పరుగులతో బాటింగు చేస్తున్నారు. మద్రాసుజట్టులోని పి కి ఆల్వాకు 3 వికెట్లు, సారంగపాణి 1, కన్నన్ 1 వికెట్టు తీసుకొన్నారు.

కటక్‌లో రంజీట్రాఫీ క్రికెటు

కటక్, డిసెంబరు 9: రంజీ ట్రాఫీ క్రికెటు టూర్నమెంటులో ఒరిస్సా జట్టుకు బీహారు జట్టుకు యిక్కడ ప్రారంభమైనది. ఒరిస్సాజట్టు ముందు బాటింగు చేయటంప్రారంభించి మూడు గంటలలో అందరు అవుటయి మొత్తం 121 పరుగులుమాత్రం చేశారు. తత్పశ్చాత్ బీహారు బాటింగు ప్రారంభించి సాయంకాలం ఆట వరకు ఆడి పరుగులు 133 పరుగులు చేశారు. సుధీర్ దాస్ 35, రజేంద్రజాన్ 47 పరుగులతో బాటింగు చేస్తున్నారు బీహారు జట్టులో మూడు బేటింగ్ 5, విదర్ బోస్ 4 వికెట్లు తీసుకొన్నారు.

ఇందోరులో క్రికెటుఆట

ఇందోరు, డిసెంబరు 9: కాంగ్రెస్సు జట్టుకు, హోల్కార్ జట్టుకు నేడు యిక్కడి మాధవరావుల క్రికెటుఆట ప్రారంభమైనది. హోల్కార్ జట్టు ముందు బాటింగు ప్రారంభించి మూడుగంటలలో అందరు అవుటయి మొత్తం 148 పరుగులు చేశారు. కామధిక్ 5, మాధవ్ 2, డోవ 3 వికెట్లు తీసుకొన్నారు. తత్పశ్చాత్ కాంగ్రెస్సు జట్టు బాటింగుచేయుట మారంభించి సాయంకాలం ఆట వరకు ఆడి పరుగులకు 5 వికెట్ల నష్టానికి 100 పరుగులు చేశారు.

గుంటూరు జిల్లాలో కాంగ్రెస్ ప్రతినిధి ఎన్నికల నిలుపుదల

ఎస్. కె. పాటిల్ ప్రకటన: మిగతా జిల్లా ఎన్నికల కార్యక్రమం వివరాలు

బొంబాయి, డిసెంబరు 9 గుంటూరు జిల్లాలో కాంగ్రెసుప్రతినిధి ఎన్నికలపంద్వంలో కోర్టుఇంజక్షన్ ఉండటంవల్ల బాటి ని ఉపసంహరణపత్రాలు వేయటం లేదని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ప్రత్యేకఅధికారి శ్రీ కె పాటిలు నేడు ప్రకటన చేశారు. గుంటూరు పంచాయితీ ఎన్నికలు, రెండుచోట్ల తప్ప మిగతావన్నీ ఇదివరలో జరిగినవి కాబట్టి మూడో తేదీ పాటిల్ ఈ ప్రకటనలో మరో పారి స్పష్టపరచారు.

మిగతాజిల్లాలలో కాంగ్రెసు ప్రతినిధుల ఎన్నికలు యేవిధంగా జరిగేది కూడా వారా ప్రకటనలో తెలిపారు. బొంబాయి రాష్ట్రకాంగ్రెసు కార్యదర్శి వి మహాలక్ష్మి నాయకత్వాన కొందరు 16 న విజయవాడ చేరుతారు 17 నుండి యెన్నికలకార్యక్రమం ప్రారంభమవుతుంది ఈ కార్యక్రమనిర్వహణ మహాలక్ష్మి అప్పగించడమైనది. ఓటు చేయడానికి అర్హులైన పంచాయత్ జాబితాలు మహాలక్ష్మి ప్రభృతులు పరిశీలించినిర్ధరిస్తారు. తీబర్నింగ్ ఆఫీసర్లు మొదలైన వారిని నియమిస్తారు. ఈ ఎన్నికలసందర్భంలో పనిచేసే కార్యకర్తలనిచారణమాత్రంగా చేయడు వాటిని కాస్త్రింలోపున్న కాంగ్రెసుయెన్నికల న్యాయస్థానాలే విచారిస్తాయి ఆంధ్రులు ఈ ఎన్నికలలోతొడ్డిడి తమరాష్ట్ర కాంగ్రెసు ఏర్పాటులు చేసుకోగలరని ఆశిస్తాను అని పాటిలు ప్రకటించారు

విజయవాడనుంచి ఆం. రా కాం కార్యదర్శి ఈ విధంగా ప్రకటించారు: మహాలక్ష్మి మూడవ పై వివిధ జిల్లాలలోని కాంగ్రెసుప్రతినిధి యెన్నికలకు యీ కింది కార్యక్రమము నిర్ణయించడమైనది. మహాలక్ష్మిదేవి ధృవపత్రము పొందిన రిటర్నింగుఆఫీసర్లు జిల్లాకాపీ చూపుపరచి వివిధ నియోజకవర్గములలో పోలింగుపడి పెదరు. పోలింగు ఆం రంగ్కడి కక్కడే బ్యాలెట్ పెట్టెలెచి, యే నియోజకవర్గంలో అభ్యర్థికియెన్నికటు వచ్చినదీ లెక్కించి, ఆ సమయానికి హాజరైయున్న అభ్యర్థులకు లేక వారివ్రాతిపూర్వకమైన అధికారముపొందియున్న ఏజంట్లకు యిచ్చెదరు.

పోలింగు కార్యక్రమం

పోలింగు ఆయా జిల్లాలలో ఆయాతేదీలలో ఈ కింది ప్రకారం జరుగుతుంది

అనంతపురం

ముదిగుబ్బ: 17 ఉ॥ 8 గం. నుండి 11 గం వరకు ముదిగుబ్బ (ట్రావెలర్సు బంగళాలో.

హిందూపురం: 17 పా॥ 8 గం నుండి 6 గం వరకు హిందూపురం (ట్రావెలర్సు బంగళాలో.

పెనుగొండ: 18 ఉ॥ 8 గం నుండి 11 గం. పెనుగొండ (ట్రావెలర్సు బంగళాలో

ధర్మవరం: 18 పా॥ 8 గం నుండి 6 గం ధర్మవరం పట్టణకాంగ్రెసు కార్యాలయంలో.

కదిరి (రెండు నియోజకవర్గములు) 19 ఉ॥ 9 గం. నుండి పా॥ 4 గం కదిరి కాంగ్రెసు కార్యాలయంలో.

అనంతపురం అర్బన్, రూరల్: 20 ఉ॥ 9 గం. నుండి పా॥ 4 గం. వరకు అనంతపురంలోని రాష్ట్ర కాంగ్రెసుశాఖా కార్యాలయంలో.

కళ్యాణదుర్గం: 21 ఉ॥ 8 గం నుండి 11 గం వరకు తెలుగుప్పలగాను రాయదిలో

ఉరవకొండ: 28 ఉ॥ 8 గం నుండి 11 గం వరకు కొట్టాలపల్లి గ్రామరాయదిలో

గుంతి: 24 మ॥ 11 నుండి 2 గం వరకు గుంతికల్లు పట్టణకాంగ్రెసు కార్యాలయంలో

బళ్లారి ఆంధ్రజిల్లా

కాయదుర్గం 22 పా॥ 8 గం. నుండి 6 గం వరకు రాకట్ల (తాలూకా కాంగ్రెసు కార్యాలయం)లో.

ఆదోని: 25 మ॥ 1 గం నుండి పా॥ 4 గం. వరకు కోటిగ్ హనుమప్ప నాయుడు గారి సత్రంలో

కడపజిల్లా

రాయచోటి 17 ఉ॥ 8 గం, నుండి 11 గం రాయచోటి నేతాజీ క్లబ్బులో

కడప: 17 పా॥ 8 గం నుండి 6 గం కడప మున్సిపల్ (ట్రావెలర్సు బంగళాలో

పులివెందుల 18 ఉ॥ 9 గం నుండి 12 గం అవూరి (ట్రావెలర్సు బంగళాలో

జమ్మలమడుగు 19 ఉ॥ 9 గం నుండి 12 గం చామేశ్వరీ సినిమా హాలులో

కమలాపురం 20 ఉ॥ 9 గం నుండి 12 గం కమలాపురం (ట్రావెలర్సు బంగళాలో.

ప్రొద్దుటూరు 21 ఉ॥ 9 గం నుండి 12 గం మున్సిపల్ (ట్రావెలర్సు బంగళాలో

బద్వేల్ 22 ఉ॥ 9 గం. నుండి 12 గం (ట్రావెలర్సు బంగళాలో

సిద్దవటం: 23 ఉ॥ 9 గం నుండి 12 గం (ట్రావెలర్సు బంగళాలో

పుల్లంపేట 24 ఉ॥ 9 గం నుండి 12 గం (ట్రావెలర్సు బంగళాలో

కర్నూలుజిల్లా

కంభం (రెండు నియోజకవర్గములు): 17 ఉ॥ 9 గం పా॥ 4 గం (ట్రావెలర్సు బంగళాలో

నంద్యాల: 18 ఉ॥ 8 గం నుండి 11 గం (ట్రావెలర్సు బంగళాలో

శిరువెళ్ల: 18 పా॥ 8 గం నుండి 6 గం అళ్లగడ్డ (ట్రావెలర్సు బంగళాలో

కోవెలకుంట్ల, బనగానపల్లె (రెండు నియోజకవర్గములు) 19 ఉ॥ 9 గం నుండి పా॥ 4 గం కోవెలకుంట్ల (ట్రావెలర్సు బంగళాలో,

కర్నూలు (రెండు నియోజకవర్గములు): 20 ఉ॥ 9 గం నుండి పా॥ 4 గం కర్నూలు (ట్రావెలర్సు బంగళాలో

నందికొట్కూరు: 21 ఉ॥ 21 గం, నుండి పా॥ 3 (ట్రావెలర్సు బంగళాలో,

చిత్తూరు-ఆంధ్రమద్రాసు జిల్లాలు

చిత్తూరు: 17 ఉ॥ 8 నుండి 11 వరకు (ట్రావెలర్సు బంగళాలో

పలమనేరు: 17 పా॥ 8 నుండి 6 వరకు (ట్రావెలర్సు బంగళాలో.

పాకాల 19 ఉ॥ 8 నుండి 11 వరకు పల్లిపులవాడలో

తిరుపతి: 19 పా॥ 8 నుండి 6 వరకు తిరుపతి పత్రికులో.

కాళహస్తి: 20 ఉ॥ 8 నుండి 11 వరకు (ట్రావెలర్సు బంగళాలో

పుత్తూరు (రెండు నియోజకవర్గములు): 21 ఉ॥ 9 నుండి పా॥ 4 వరకు (ట్రావెలర్సు బంగళాలో.

ఒట్లిపట్టు: 22 ఉ॥ 8 నుండి 11 వరకు పల్లిపులవాడలో

తిరుత్తని: 22 పా॥ 8 నుండి 6 వరకు (ట్రావెలర్సు బంగళాలో

మద్రాసు (కార్లు నియోజకవర్గములు): 23 ఉ॥ 9 పా॥ 4 వరకు మద్రాసు మహాజనపథి హాలులో

నెల్లూరు జిల్లా

